# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

**ప్రాంతీయ వార్తలు**

**తేది : 30-05-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **భారత్ ప్రపంచానికి అందించిన గొప్ప కానుక యోగా అని సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.**
2. **కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్ ఈరోజు ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.**
3. **రాష్ట్ర వ్యాప్తంగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.**
4. **యోగాంధ్రలో భాగంగా పలు జిల్లాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.**
5. **సౌత్ కొరియాలో జరుగుతున్న 26వ ఆసియా అథ్లెటిక్స్ లో రాష్ట్రానికి చెందిన క్రీడాకారిణులు బంగారు పతకాలను సాధించారు.**

===========================

భారత్ ప్రపంచానికి అందించిన గొప్ప కానుక యోగా అని సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం రామనారాయణంలో ఈరోజు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. రామధనుస్సు ఆకారంలో 1500 మందితో యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ .. 27 సెకన్లు

---------------------------

కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా వేర్వేరుగా ఈరోజు ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వారికి తిరుమల తిరుపతి దేవస్థానం -టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వారిని టీటీడీ వేదపండితులు ఆశీర్వదించగా స్వామి వారి తీర్థప్రసాదాలను అదనపు కార్యనిర్వహణాధికారి వెంకయ్యచౌదరి అందజేశారు.

---------------------------

వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం రైతులు అధిక దిగుబడి సాధించేందుకు దోహదపడుతుందని కృషి విజ్ఞాన కేంద్రం అధికారి ఎస్.ఎన్.మల్లేశ్వరి తెలిపారు. ఈరోజు అనంతపురం జిల్లాలోని ఉట్లూరు, గుత్తి,

నల్లమాడ మండలాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ..

..వాయిస్.. 30 సెకన్లు

---

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలంలోని కురుకుట్టి, తోనం, మామిడిపల్లి గ్రామాలలో నిన్న వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు జీడిలో వేసే అంతర పంటలు, అరటిలో వచ్చే పురుగులు, తెగులు నివారణ కోసం ఉపయోగించాల్సిన రసాయనాలు, ఎరువులు వంటి పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

---

వ్యవసాయంలో సాంకేతికతను జోడిస్తూ అధిక దిగుబడులు సాధించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి సూచించారు. జిల్లాలోని మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నిన్న నిర్వహించిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 40 రైతు సంఘాలకు డ్రోన్స్ అందివ్వడం జరిగిందన్నారు.

---

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర–2025 పేరుతో నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా కాకినాడ, పార్వతీపురం మన్యం, విజయనగరం, వైఎస్సార్ కడప, ఎన్టీఆర్ జిల్లాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా పోలీస్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

..వాయిస్.. 28 సెకన్లు

---

ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చని తిరుపతి జిల్లా విద్యుత్ శాఖాధికారి నాగేశ్వరరావు అన్నారు. శ్రీకాళహస్తిలో ఈరోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, సూర్యఘర్ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 17 వేల 206 మంది లబ్ధిపొందారని చెప్పారు. ఈ పథకం కింద సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకునేవారికీ రాయితీని ప్రభుత్వం అందిస్తోందని తెలుపుతూ..

వాయిస్ ..28 సెకన్లు

---

సౌత్ కొరియాలో జరుగుతున్న 26వ ఆసియా అథ్లెటిక్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారిణులు బంగారు పతకాలను సాధించారు. 100 మీటర్ల హర్డిల్స్ విభాగంలో విశాఖపట్నంకు చెందిన క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ

స్వర్ణం సాధించగా, 400 మీటర్ల రిలేలో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కుంజా రజిత స్వర్ణం సాధించారు.

కాగా.. రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వీరి విజయం తెలుగు క్రీడాకారులకు గర్వకారణం, యువతకి స్ఫూర్తి అని పేర్కొన్నారు.

---------------------------

ఎగువ పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టు నుంచి 88 వేల 835 క్యూసెక్కులు, సుంకేశుల జలాశయం నుంచి 8 వేల 824 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయంలో ఈ రోజు ప్రస్తుత నీటిమట్టం 818.20 అడుగులుగా ఉండగా.. నీటి నిల్వ 39.5529 టీఎంసీలుగా నమోదైందని అధికారులు తెలిపారు.

---------------------------

వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్రవాయుగుండంగా మారిందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రెండురోజులపాటు భారీవర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి జి. లక్ష్మీ తెలుపుతూ,

వాయిస్... 26 సెకన్లు

---------------------------

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఆరు ప్రత్యేక రైళ్లను మరికొంతకాలం పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతి సోమవారం నడిచే కాచిగూడ-మధురై రైలు జులై 28 వరకు, బుధవారం తిరుగు ప్రయాణమయ్యే మధురై-కాచిగూడ రైలును జులై 30 వరకు పొడిగించినట్లు తెలిపింది. ప్రతి శుక్రవారం నడిచే కాచిగూడ-నాగర్‌కోయిల్ రైలు జులై 11 వరకు, ప్రతి ఆదివారం బయల్దేరే నాగర్‌కోయిల్-కాచిగూడ జులై 13 వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. అలాగే ప్రతి శనివారం నడిచే చర్లపల్లి-దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 28 వరకు, దానాపూర్-చర్లపల్లి రైలును జూన్ 30 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది.

=====================